


EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
03-01-2025
పేజీలు: 02

## రాష్ట్రంలో పడిపోయిన ఉష్ణోగ్రతలు

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత విపరీతంగా ఉంది. కొమురం భీమ్ జిల్లా సిర్పూర్, గిన్నెదారిలో 6.5C అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ తెలిపింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.9C, ADB జిల్లా బేలలో 7.1C కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పొగమంచు సైతం ఇబ్బంది పెడుతోంది. మరో 2 రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.



### శబరిమలలో హైదరాబాద్

## అయ్యప్ప స్వాముల బస్సు బోల్తా..

**డ్రైవర్ మృతి**

హైదరాబాద్ నుంచి శబరిమల వెళ్తున్న అయ్యప్ప స్వాముల బస్సు ప్రమాదానికి గురైంది. శబరిమల ఘాట్ రోడ్డులో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతించారు. స్వాములు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన స్వాములను కొట్టాయం మెడికల్ కాలేజీ దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 22 మంది ఉన్నారని చెప్పారు. హైదరాబాద్ పాతబస్తీ, మాదన్నపేట, ఉప్పర్ గూడకు చెందిన అయ్యప్ప



స్వాములు ప్రైవేటు బస్సులో శబరిమలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎరుమెలి నుంచి పంపా నది వెళ్తుండగా.. నదికి 15 కిలోమీటర్ల దూరంలో ఘాట్ రోడ్డులో మూలమలుపు వద్ద బస్సు అదుపుతప్పి బోల్తాపడింది.




## ట్రైలర్ తో మొత్తం “గేమ్” మార్చేసిన శంకర్, రామ్ చరణ్‌లు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ కలయికలో తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రమే "గేమ్ ఛేంజర్" ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అవైటెడ్ సినిమా ఇది కాగా ఫైనల్ గా రిలీజ్ కి మేకర్స్ తీసుకోచేస్తున్నారు. ఇక లేటెస్ట్ గా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ కి కూడా తెచ్చేసారు. అయితే ఈ ట్రైలర్ మాత్రం బ్లాక్ బస్టర్ అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు. దీనికి ముందు అంతా ఎక్కడో కొన్ని అనుమానాలు చాలా మందికి ఉండి ఉండొచ్చు కానీ ట్రైలర్ తో మాత్రం దర్శకుడు శంకర్ హీరో రామ్ చరణ్ లు మొత్తం గేమ్ ని మార్చేసారని చెప్పడంలో ఎలాంటి డౌట్ లేదు. ఇక ఈ ట్రైలర్ తర్వాత అంచనాలు మరింత పెరిగాయి. అంతే కాకుండా చాలా మంది రిపీట్స్ లో చూస్తుంటే ఇంకా ఎక్కేస్తుంది అంటున్నారు.. ఇలా మొత్తనికి గేమ్ ఛేంజర్ ట్రైలర్ మాత్రం మొత్తం గేమ్ ఛేంజ్ చేసేసి సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది అని చెప్పాలి.



## వందే భారత్ స్లీపర్ ట్రైన్ అదుర్స్

దేశంలో వందే భారత్ స్లీపర్ రైలు త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలోనే ఇటీవల ఈ రైలును పలు ప్రాంతాల్లో పరీక్షించారు. ఆ క్రమంలో ఈ ట్రైన్ ఖచ్చితమైన వేగంతో దూసుకెళ్లింది. అదే సమయంలో ట్రైన్‌లో నీటితో నింపిన ఓ గ్లాసు నుంచి చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. అందుకు సంబంధించిన ఓ వీడియోను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ వీడియో చూసిన పలువురు గ్రేట్ అని కామెంట్లు చేస్తున్నారు. ఈ ట్రైన్ పనితీరును మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు.

**పలు ప్రాంతాల్లో టెస్టింగ్**

కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్డా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది.

**బరువు ఉంచుతూ స్పీడ్..**

కోటా నాగ్డా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది.

**మొత్తం కోచ్‌లు ఎన్నో తెలుసా..**

రాజధాని ఎక్స్‌ప్రెస్ కంటే మెరుగైన సౌకర్యాలతో వస్తున్న వందే భారత్ స్లీపర్ 180 kmph వేగంతో సెమీ-హై స్పీడ్ రైలు అవుతుంది. BEML తయారు చేసిన మొదటి నమూనా మొత్తం 16 కోచ్‌లను కలిగి ఉంటుంది. ఇందులో 11 AC 3 టైర్ కోచ్‌లు, 4 AC 2 టైర్ కోచ్‌లు, ఒక AC ఫస్ట్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. అలాగే రెండు కోచ్‌లు ఎస్ఎల్ఆర్‌గా ఉంటాయి. 16 కోచ్‌ల రైలు మొత్తం 823 మంది ప్రయాణికులు ప్రయాణించేలా రూపొందించబడింది. ఇందులో AC 3 టైర్‌లో 611 బెర్తులు, AC 2 టైర్‌లో 188 బెర్తులు, AC 1లో 24 బెర్తులు ఉన్నాయి. దీనిని జనవరి 2025లో ఢిల్లీ-ముంబై లేదా ఢిల్లీ-కోల్‌కతా మార్గంలో మొదలవుతుందని తెలుస్తోంది.



## రిషబ్ పంత్ భారీ సిక్సర్

సిడ్నీ టెస్టులో రిషబ్ పంత్ ఓ భారీ సిక్సర్ కొట్టాడు. అతను కొట్టిన పవర్ షాట్‌కు.. బంతి ఏకంగా సైడ్‌స్క్రీన్‌పై చిక్కుకుపోయింది. బ్యూ వెబ్‌స్టర్ వేసిన 46వ ఓవర్‌లో .. పంత్ తన పవర్ స్ట్రోక్‌తో అలరించాడు. నిజానికి ఈ మ్యాచ్‌లో పంత్ పలుమార్లు బౌలర్ల ఆగ్రహానికి గురయ్యాడు. అనేక బంతులు అతని శరీరానికి బలంగా తగిలాయి. కొన్ని దెబ్బలకు అతను ఫిజియో నుంచి చికిత్స కూడా తీసుకున్నాడు. అయితే వెన్నుచూపని పంత్.. కొత్త బౌలర్ వెబ్‌స్టర్ బౌలింగ్ లో లాంగ్ ఆన్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. బంతి సైట్ స్క్రీన్‌పై చిక్కుకోవడాన్ని దాన్ని తీసేందుకు గ్రౌండ్ స్టాఫ్ రంగంలోకి దిగింది. నిచ్చెన వేసుకుని మరీ ఆ బంతిని తీశారు. ఆ షాట్ వీడియోను ఎంజాయ్ చేయండి.

## ఉదయభాను సంచలన నిర్ణయం

బుల్లి తెర యాంకర్లు అప్పుడప్పుడూ వెండి తెరపై సందడి చేస్తుండటం చాలా కాలంగా చూస్తూనే ఉన్నాం. సుమ, ఝాన్సీ, శిల్పా చక్రవర్తి, అనసూయ, రష్మీ ఇలా చాలామంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఝాన్సీ యాంకరింగ్ మానేసి నటిగా బిజీ అయిపోయింది. సుమ ఓ సినిమాలో ప్రధాన పాత్ర పోషించింది. అనసూయ అయితే.. యాంకరింగ్, యాక్టింగ్ ఐటెం సాంగ్స్ ఇలా బిజీగానే ఉంటుంది. ఉదయభాను మొదటి నుంచి వెండి తెరపై ఫోకస్ చేస్తూనే ఉంది. కానీ సరైన పాత్ర దక్కలేదు. ఒకట్రెండు సినిమాల్లో ఐటెమ్ సాంగ్స్ చేసింది. హీరోయిన్‌గా ప్రయత్నించింది. ఇప్పుడు తనలోని మరో యాంగిల్‌ను బయటపెట్టడానికి సిద్ధమవుతోంథి. విలనీ చూపించడానికి రెడీ అంటోంది.





## రైలు పట్టాలపై పబ్‌జీ.. ముగ్గురు యువకుల మృతి

పబ్‌జీ ఆట పిచ్చి బిహార్‌లో ముగ్గురు టీనేజీ యువకుల ప్రాణాలు తీసింది. పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు కుర్రాళ్లు మాన్సా తోలా ప్రాంతంలో రైలుపట్టాలపై పబ్‌జీ ఆడుతున్నారు. ఇయర్ ఫోన్స్ పెట్టుకుని ఉండటంతో రైలు వస్తున్న సంగతి వారు గుర్తించలేదు. వారిపైనుంచి రైలు వెళ్లిపోయింది. దీంతో అందరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారని అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.




## జియో రూ.40,000 కోట్ల IPO

రిలయన్స్ జియో IPOకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దీని ద్వారా రూ.40,000 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే జరిగితే స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద IPOగా రిలయన్స్ జియో పేరు నిలిచిపోతుంది. ఇందుకోసం సంస్థ విలువను రూ.10లక్షల కోట్లుగా చూపించనున్నట్లు తెలుస్తోంది. మే/జూన్ తర్వాత ఈ IPO మార్కెట్లోకి వచ్చే ఛాన్సుంది.



## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్!

రేషన్ కార్డుదారులకు ఫిబ్రవరి లేదా మార్చి నుంచి సన్నబియ్యం ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒక్కో మనిషికి 6కేజీలు ఇవ్వాలని, శనివారం జరిగే క్యాబినెట్ భేటీలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనుంది. కొత్త వడ్లను కొనుగోలు చేసిన ప్రభుత్వం వాటిని వెంటనే మిల్లుకు పంపిస్తే బియ్యం సరిగ్గా రావని, అందుకే 2నెలలు తర్వాత మిల్లాడించి పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.



## డబుల్ డెక్కర్‌గా విజయవాడ, వైజాగ్ మెట్రోలు

విజయవాడ, వైజాగ్‌లో మెట్రో ప్రాజెక్టులకు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌ను రూపొందించాలని సర్కారు భావిస్తోంది. దీనికి సంబంధించిన డిజైన్లను సీఎం చంద్రబాబు తాజాగా ఆమోదించారు. డబుల్ డెక్కర్ ప్లాన్‌లో పైన మెట్రో ట్రాక్, కింద వాహనాలకు ఫ్లై ఓవర్ ఉంటుంది. వైజాగ్‌లో మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు, గాజువాక నుంచి స్టీల్ ప్లాంట్ వరకూ, విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకూ డబుల్ డెక్కర్ ఉంటుంది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM

# మళ్లీ విఫలమైన టీమిండియా..
# సిడ్నీ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 185 ఆలౌట్



ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిడ్నీ టెస్టులో.. ఇండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైంది. చివర్లో కెప్టెన్ బుమ్రా కొన్ని మెరుపులు మెరిపించాడు. అతను 22 రన్స్ చేసి ఔటయ్యాడు. బుమ్రా ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలు, ఓ సిక్సర్ ఉన్నాయి. బోలాండ్, కమ్మిన్స్ బౌలింగ్‌లో బుమ్రా కొన్ని డేరింగ్ షాట్స్ ఆడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇండియా మరోసారి తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో విఫలమైంది. కనీసం 200 రన్స్ కూడా చేయలేకపోయింది. ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్లు దుమ్ము రేపారు. సిడ్నీ మైదానంలో స్పీడ్ బౌలర్లకే 9 వికెట్లు దక్కాయి. బోలాండ్ 4, స్టార్క్ 3, కమ్మిన్స్ రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకముందు టాస్ గెలిచిన ఇండియా మొదట బ్యాటింగ్ ఎంచుకున్నది. ఇండియన్ టాప్ ఆర్డర్ మరోసారి పేలవ ప్రదర్శన ఇచ్చింది. జైస్వాల్ 10, రాహుల్ 4, గిల్ 20, కోహ్లీ 17, పంత్ 40 రన్స్ చేసి ఔటయ్యారు. సిడ్నీ టెస్టుకు బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించాడు. ఫామ్‌లో లేని రోహిత్ శర్మకు రెస్ట్ ఇవ్వడంతో.. ఫాస్ట్ బౌలర్ ఆ రోల్ ప్లే చేస్తున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా ఒక వికెట్ కోల్పోయి 9 రన్స్ చేసింది. ఖవాజా వికెట్‌ను బుమ్రా తీశాడు. అతను 2 రన్స్ చేసి ఔటయ్యాడు.



## 10 నిమిషాల్లో రోగుల చెంతకు..
# బ్లింకిట్ అంబులెన్స్ సేవలు

క్విక్ ఈ కామర్స్ సంస్థ బ్లింకిట్ మరో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది. బ్లింకిట్ ఇప్పటికే ఆర్డర్ చేసిన పది నిమిషాల్లోనే నిత్యావసర సరకులు, ఇతర వస్తువులు డోర్ డెలివరీ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అంబులెన్స్ సర్వీసెస్‌ను కూడా వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టిన గ్రాసరీస్‌ను పది నిమిషాల్లో డెలివరీ చేసినట్టుగానే .. కేవలం 10 నిమిషాల్లోనే అంబులెన్స్ రోగుల చెంతకు వచ్చేలా 'బ్లింకిట్ అంబులెన్స్' సేవలను గురువారం ప్రారంభించింది. తొలుత గురుగ్రామ్ లోని కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. బ్లింకిట్ యాప్‌లోనే ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. తాము ప్రవేశపెట్టిన ఈ అంబులెన్సుల్లో ఆక్సిజన్ సిలిండర్, స్ట్రెచర్, మానిటర్, అత్యవసర మందులు, ఇంజెక్షన్లు, వీల్‌చెయిర్ సహా ఒక్కో అంబులెన్స్‌లో పారా మెడికో, ఒక సహాయకుడు, డ్రైవర్ ఉంటారని తెలిపింది. అత్యవసర సమయంలో రోగులకు వీరు సేవలందించనున్నట్లు పేర్కొంది. త్వరలోనే ఈ సేవలు మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని బ్లింకిట్ వెల్లడించింది. వచ్చే రెండు లేదా మూడేళ్లలో ఈ సేవలు అన్ని ప్రధాన నగరాలకు విస్తరిస్తామని బ్లింకిట్ సీఈఓ అల్బిందర్ ధిండ్సా తెలిపారు.




## మహా కుంభమేళాకు మరిన్ని ప్రత్యేక రైళ్లు

ఉత్తర్ ప్రదేశ్‌లో జనవరి 14 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు 26 అదనపు రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వచ్చే నెల 5 నుంచి 27 వరకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి యూపీ మధ్య నడవనున్నాయి. గుంటూరు, మచిలీపట్నం, కాకినాడ నుంచి వెళ్లే రైళ్లు వరంగల్, రామగుండం మీదుగా వెళ్లనున్నాయి.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ 6న ప్రారంభం

కేంద్ర ప్రభుత్వం రూ.430 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 6న ప్రధాన నరేంద్రమోడీ ఈ టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించనున్నారు. అయితే డిసెంబర్ 28న కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించాల్సి ఉండే. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. దీంతో మళ్లీ ఇప్పుడు ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.






## వైజాగ్‌లో రేపు నేవీ డే విన్యాసాలు

నౌకాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేవీ రేపు విశాఖలో విన్యాసాలు చేయనుంది. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత నేవీ కృషికి గుర్తుగా ఏటా డిసెంబరు 4న నేవీ డేను జరుపుతున్నారు. గత నెల 4న ఒడిశాలోని పూరీలో విన్యాసాలు నిర్వహించగా ఈ ఏడాది వాటి కొనసాగింపు వేడుకలు వైజాగ్‌లో జరగనున్నాయి.





# మంటల మధ్య రైడ్..
## స్టన్నింగ్‌గా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ BSS12 లుక్

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి BSS12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే సంయుక్తా మీనన్ పోషిస్తున్న పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తోంది.ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు.







## భవనంపై కూలిన విమానం..
# ఇద్దరు మృతి

అగ్రరాజ్యం అమెరికాలో వరుస ప్రమాదాలు కొనసాగుతున్నాయి. కొత్త ఏడాది వేళ ట్రక్కు బీభత్సం, కాల్పులు, పేలుళ్లతో వణికిపోయిన విషయం తెలిసిందే. తాజాగా కాలిఫోర్నియాలో ఓ చిన్న విమానం కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. సౌత్ కాలిఫోర్నియాలోని ఆరెంజ్ కౌంటీ నగరం ఫులర్టన్‌లో ఓ చిన్నపాటి విమానం భవనంపై కూలిపోయింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున పొగ ఎగసిపడింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 18 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## శాన్వి శ్రీవాస్తవ గ్లామర్ షో

శాన్వి శ్రీవాత్సవ.. ఈ పేరుకు కొత్తగా పరిచయం అవసరం లేదు. లవ్లీ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. ఆ సినిమా బాగానే ఆడినా కూడా తెలుగులో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది. అయితే పక్కనున్న కన్నడలో మాత్రం సంచలనాలు సృష్టిస్తుంది ఈ భామ. అక్కడ స్టార్ హీరోలతో నటిస్తూ రప్ఫాడిస్తుంది. సినిమా ఇండస్ట్రీలో చాలా కాలం పాటు అగ్ర హీరోయిన్ గా కొనసాగాలి అంటే అంత సాధారణమైన విషయం కాదు. పోటీలో చాలామంది బ్యూటీలు వస్తూ ఉంటారు వెళుతూ ఉంటారు. ఆ తర్వాత నుంచి ఆమె తెలుగు సినీ పరిశ్రమలో కనిపించట్లేదు. కేవలం కన్నడ సినిమాలు మాత్రమే చేస్తోంది.